క్లుప్తంగా

ముళ్లపొదల తొలగింపు



వాజేడు: మండల పరిధిలోని గుమ్మడి దొడ్డి గ్రామంలో గురువారం రహదారి పక్కన ఉన్న పొదలు, పిచ్చి మొక్కలను తొలగించారు. గ్రామంలోని రహదారుల వెంట ఉన్న పొదలను, పిచ్చి చెట్లను ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు, సెక్రెటరీ అశోక్ పర్యవేక్షణలో గ్రామ పంచాయతీ సిబ్బందితో తొలగించారు.

'చలో హైదరాబాద్' విజయవంతం చేయండి

మంగపేట: డిఫరెంట్ ఏబుల్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ (డీఏఈడబ్ల్యూఏ)ఆధ్వర్యంలో డిసెంబర్ ఒకటిన తలపెట్టిన దివ్యాంగ ఉద్యోగులు చలో హదరాబాద్ కార్యక్రమాన్ని వజయవంతం చేయాలని ఆసంఘం గౌరవ సలహాదారు గడ్డం శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. డిసెంబర్ 01న హైదరాబాద్ గాంధీ భవన్‌లో సమీపంలోని ప్రకాశం హాల్‌లో నిర్వహించ తలపెట్టిన దివ్యాగ ఉద్యోగుల సర్వసభ్య సమావేశానికి బాధ్యతగా ప్రతి ఒక్కరూ తరలిరావాలని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని కేడర్ల వారీగా బాధ్యతతో పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. సమావేశంలో దివ్యాంగ ఉద్యోగులకు అన్ని కేటగిరీలకు సంబంధించిన సమస్యలపై 33 జిల్లాల నుంచి చర్చ జరుగుతుందని పేర్కొన్నారు.

విద్యుత్ షాక్‌తో పాడిగేదె మృతి



మంగపేట: మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన నిమ్మల సమ్మయ్య అనే వ్యక్తికి చెందిన పాడిగేదె విద్యుత్ షాక్‌తో గురువారం మృతి చెందింది. బాధితుడు సమయ్య తెలిపిన వివరాల మేరకు రోజువారీగా మేతకోసం గ్రామసమీపంలోని గోదావరి ఒడ్డుకు వెళ్లింది. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ పక్కన గడ్డి మేస్తున్న క్రమంలో విద్యుత్ వైర్‌కు తాకి అక్కడికక్కడే మృతి చెందింది. పాడిగేదె మృతి చెందడంతో రూ.55,000 నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు.

గవర్నర్‌కు ఆహ్వానం

మహబూబాబాద్ అర్బన్ : వచ్చే నెలలో హైదరాబాద్‌లో జరిగే బంజారాల ధార్మి వ్యాప్తి మహా సమ్మేళనానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను ఆహ్వానించినట్లు మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్ తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని గవర్నర్ నివాసంలో మాజీ ఎంపీ, గిరిజన ఉద్యోగ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి బంజారాల ధార్మి మహా సమేళనానికి రావాలని ఆహ్వానించారు.డీటీ నాయక్, అమర్‌సింగ్ తిలావత్, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గుంతల పూడ్చివేత

నర్సింహులపేట : మండలంలోని పెద్ద నాగారం స్టేజీ సమీపంలో వరంగల్–ఖమ్మం ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా ఉన్న గుంతలను గురువారం స్థానికులు పూడ్చారు. అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రమాదాల నియంత్రణకు స్థానికులు సొంత ఖర్చులతో గుంతలను పూడ్చి మరమ్మతులు చేశారు.

మండల కమిటీ ఎన్నిక

గార్ల : టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మాచర్ల సుందర్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఐ.షరీఫ్, ఉపాధ్యక్షుడిగా కె.దేవేందర్, కోశాధికారిగా అబ్దుల్ ఖదీర్, కార్యదర్శులుగా జె.సుశీల, జి.పూల్‌సింగ్, స్వర్ణలత, రాజేశ్వరి, అశ్వినివర్మను ఎన్నుకున్నారు. అనంతరం గోపాలపురం హైస్కూల్లో ఇటీవల పదవీ విరమణ పొందిన పద్మను ఘనంగా సన్మానించారు.

బాలసదన్‌కు బాల కార్మికులు

తొర్రూరు : మధ్యప్రదేశ్‌కు చెందిన ఇద్దరు బాల కార్మికులు తొర్రూరులోని ఓ దుప్పట్ల దుకాణంలో పనిచేస్తున్నారు. స్థానికుల ఫిర్యాదు మేరకు చైల్డ్ లైన్ ప్రతినిధులు పట్టణానికి వచ్చి దుకాణంలో పనిచేస్తున్న బాలలను గుర్తించారు. దుకాణ యజమానికి కౌన్సిలింగ్ ఇచ్చి బాలలను జిల్లాలోని బాల సదన్‌కు గురువారం తరలించారు. చైల్డ్ లైన్ సూపర్ వైజర్ సరోజ, ప్రతినిధి అనిల్‌కుమార్, కానిస్టేబుల్ పరమేష్‌లు పాల్గొన్నారు.

ఆడపిల్లలపై వివక్ష చూపొద్దు

గార్ల : ఆడపిల్లలపై తల్లిదండ్రులు లింగ వివక్ష చూపరాదని, అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలను చూడాలని జిల్లా మహిళా సాధికారిత జెండర్ స్పెషలిస్ట్ నలమాస అరుణ అన్నారు. గురువారం గార్లలోని బాలికోన్నత పాఠశాలలో బేటీ బచావో, బేటీ పడావో పై ఆమె బాలికలకు అవగాహన కల్పించారు. నేటి సమాజంలో అమ్మాయిలకు రక్షణ కరువైందన్నారు.

గుప్పుమంటున్న గుడుంబా

- పక్క రాష్ట్రం నుంచి సరఫరా
- తనిఖీల సమయంలో పట్టుకుంటున్న పోలీసులు

వాజేడు: మండలంలో గుడుంబా గుప్పుమంటోంది. పోలీసులు గుడుంబాను నియంత్రించడానికి ఎంత ప్రయత్నం చేసినా అక్రమంగా తెచ్చి విక్రయిస్తున్న వారు మాత్రం తగ్గడంలేదు. సమీప రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్ నుంచి గుడుంబాను పలు రకాలుగా తీసుకొస్తున్నారు. పోలీసుల తనిఖీల్లో కొంత మంది పట్టుబడినప్పటికీ పలువురు మాత్రం పోలీసుల కళ్లుగప్పి తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. గుడుంబా తక్కువ ధరకు (ప్యాకెట్‌కు రూ.30) లభిస్తుండడంతో మద్యం ప్రియులు ఆసక్తి చూపుతున్నారు. దీంతో గుడుంబాను విక్రయించే వారు రహస్య ప్రదేశాల్లో ఉంచి నమ్మకమైన వారు వస్తేనే అమ్ముతున్నారు.



గుడుంబా ప్యాకెట్లు (ఫైల్)

పొరుగు రాష్ట్రం నుంచి సరఫరా..

సమీప రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని పలు గ్రామాల నుంచి కొందరు వ్యాపారులు నాటు సారాను తీసుకొస్తున్నారు. పోలీసుల తనిఖీలు లేని సమయంలో రహస్యంగా ద్విచక్రవాహనాలు ఇతర వాహనాల ద్వారా తీసుకొచ్చి నిల్వ చేసి వ్యాపారం చేస్తున్నారు. పోలీసులు తెలంగాణ సరి హద్దులో తనిఖీలు చేసిన సమయంలో కొందరు మాత్రమే చిక్కుతుండడం గమనార్హం. మిగతా వారు పోలీసుల కంటపడకుండా వ్యవహారం నడిస్తున్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో గుడుంబా తక్కువ ధరకు లభిస్తుండడంతో అక్కడ నుంచి దిగుమతి చేసుకునేందుకు వ్యాపారులు ఆసక్తి చూపుతున్నారు. పోలీసులు ఇళ్లల్లో సోదాలు చేసిన సమయంలో దొరికిన వారిపై కేసులను నమోదు చేస్తున్నారు. పోలీసులకు పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించి ప్రత్యామ్నాయ ఉపాధి చూపుకోవాలని చెబుతున్నారు. గ్రామాల్లో సారాతో కలిగే అనర్థాలను వివరిస్తున్నారు. అయినా కొందరు రహస్య మార్గాల ద్వారా సారాను తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు చూసీ చూడనట్లుగా ఉండడం వల్లనే గుడుంబా వ్యాపారం జోరుగా సాగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

కరాటేతో బాలికలకు ఆత్మరక్షణ



శిక్షణను పర్యవేక్షిస్తున్న మల్లయ్య, కరాటే మాస్టర్

ఏటూరునాగారం: బాలికలకు కరాటేతోనే ఆత్మరక్షణ ఉంటుందని ఎంఈఓ కొయ్యడ మల్లయ్య అన్నారు. నూతనంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలో బాలికల కోసం రాణి లక్ష్మీ భాయ్ ఆత్మరక్షణ శిక్షణ పథకం పేరుతో కరాటే కార్యక్రమాన్ని చేపట్టింది. గురువారం మండల కేంద్రంలోని రామన్నగూడెం జెడ్పీహెచ్‌ఎస్, కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినులకు కరాటే శిక్షణను ఎంఈఓ ప్రారంభించి, మాట్లాడారు. సీనియర్ కరాటే మాస్టర్ ఎండ్ అబ్బు ద్వారా శిక్షణ తరగతులు ప్రారంభించడం జరిగిందన్నారు. నేటి సమాజంలో అనేక అఘాయిత్యాలు జరుగుతున్నాయన్నారు. కరాటే వల్ల మానసికంగా ధృడంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కేజీబీవీ ప్రిన్సిపాల్ అరుణ, పీఈటీ స్వరూప, కరాటే మాస్టర్ హుస్సేన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

కన్నాయిగూడెం: మండలంలోని గూర్రేవుల జిల్లా పరిశత్ పాఠశాలలోని విద్యార్థులకు ఉపాధ్యాయులు స్పోర్ట్స్ దుస్తులను తమ సొంత ఖర్చులతో అందజేశారు. ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీల్లో పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులు, నూతన డీఎస్సీ ద్వారా పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాపయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పాపయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామ్ సుందర్, రమేశ్, కవిత, జమున, రవీందర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



దుస్తులను అందజేస్తున్న ఉపాధ్యాయులు

అయ్యప్ప స్వాములకు పడి బిక్ష

గోవిందరావుపేట: మండలకేంద్రంలోని గోవింద రాజుల స్వామి ఆలయంలో అయ్యప్ప స్వాములకు బిక్ష (అన్న వితరణ) కార్యక్రమాన్ని మండల పరిషత్ సూపరింటెండెంట్ గద్దె సాయిదుర్గలక్ష్మి –రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేరకు గురువారం ఉదయం పార్వతీ పరమేశ్వర్లు, సాయిబాబా సాకవమి ఆలయ అర్చకులు సాయి లేజ అభిషేక కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం స్వామి వారికి హారతి కార్యక్రమం నిర్వహించి అనంతరం అయ్యప్ప స్వాములు, , భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సృజన్, ఎంపీడీఓ జవహర్‌రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

కన్నాయిగూడెం: మండలంలోని అయ్యప్ప స్వాములతో కల్వచర్ల ప్రకాశ్ తన ఇంటి వద్ద పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. పలుగ్రామాల అయ్యప్ప మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.



పూజ చేస్తున్న అయ్యప్ప స్వాములు



అన్నవితరణ చేస్తున్న సాయిదుర్గ, రామారావు

17 మంది వృద్ధులకు కంటి శస్త్ర చికిత్స

ఏటూరునాగారం: మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 17 మంది వృద్ధులకు ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేస్తున్నట్లు శంకర్ ఐ ఆస్పత్రి ఇన్‌చార్జ్ బాలరాజు, అప్తాలమిక్ వైద్యుడు రిషాద్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని సాయి బాబా ఆలయం పరిధిలో ఆలయ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ హైదరాబాద్‌లోని శంకర్ ఐ ఆస్పత్రి యజమాన్యం ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో అవసరం ఉన్నవారికి శస్త్ర చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. మిగతా వారికి పరీక్షలు చేసి కంటి అద్దాలను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది బాలరాజు, భత్యుషా, తీరత్‌కుమార్, గగన్ దీప్, రాహుల్ మాలోతు పాల్గొన్నారు.



ఆపరేషన్ కోసం వెళ్తున్న వృద్ధులు

కాళేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు



సన్మానిస్తున్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు

కాళేశ్వరం: మహాదేవపూర్ మండలం కాళేశ్వరాలయంలో పుష్పగిరి విట్రియో ఐ ఇన్‌స్టిట్యూట్ వ్యవస్థాపక మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.గోవింద్ హరి ప్రత్యేక పూజలు చేశారు. గురువారం కాంగ్రెస్ పార్టీ పక్షాన వారికి హరిత హోటల్‌లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. మంథని నియోజకవర్గంలో అధునాతన టెక్నాలజీ తో ఆస్పత్రి నిర్మాణం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బా బు వ్యక్తిగత సహాయకులు, హాస్పిటల్స్ ఇన్‌చార్జ్ మహేంద్రయాదవ్, మహదేవపూర్ ప్యాక్స్ చైర్మన్ చల్లా తిరుపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి సీనియర్ నాయకులు మా చర్ల సారయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు ముక్కల్ల మనోజ్ రెడ్డి, దాసరి కుమార్‌లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



బియ్యం పంపిణీ చేస్తున్న నాయకులు

కన్నాయిగూడెం: ఇటీవలి కాలంలో మండల పరిధిలోని ఏటూరు గ్రామానికి చిట్యాల లాలక్క అనారోగ్యంతో మృతి చెందింది. వారి కుటుంబాన్ని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో నాయకులు గురువారం పరామర్శించారు. లాలక్క చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి, బాధితులకు బియ్యం, వంట సామగ్రి అందించారు. లాలక్క కుటుంబానికి బీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని అధ్యక్షుడు సమ్మయ్య అన్నారు. పార్టీలో ఎవరికి ఇబ్బంది ఉన్నా.. అధైర్య పడొద్దని ఈసందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో సుగ్గుల సంజీవ్, ప్రమోద్, రవీందర్, చంటి, రామిసెట్టి రాజు, మహేందర్, సుగ్గుల మహేష్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వంటతో ఆరోగ్యం

ఏటూరునాగారం: ప్రస్తుత సమాజంలో బయటి వంటలు, ఆహారం తినడం వల్ల మనుషులు అనారోగ్యాల బారిన పడుతున్నారని, ఇంటి వంట ఒంటికి ఆరోగ్యమని జెడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయుడు సాంబశివరావు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థినులు ఇంటి నుంచి స్వయంగా తయారు చేసిన వంటలను ప్రదర్శించారు. తయారు చేసిన వంటలను రుచి చూసిన హెచ్‌ఎం విద్యార్థినులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చాట్ల రవి, శీధర్, పల్లె నాగరాజు పాల్గొన్నారు.



వంటలను పరిశీలిస్తున్న హెచ్‌ఎం సాంబశివరావు

మహాసభలను విజయవంతం చేయాలి

గోవిందరావుపేట : డిసెంబర్ 6, 7 తేదీల్లో ఏటూరు నాగారంలో నిర్వహించనున్న సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం మండల సమావేశం నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారం మోపుతూ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు రాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. మహాసభలకు రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పోతినేని సుదర్శన్ హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గొంది రాజేష్, నాగరాజు, రామస్వామి, అమ్జద్‌పాషా, కవిత, కృష్ణారావు, చంద్రారెడ్డి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మల్లారెడ్డి

షార్ట్ సర్క్యూట్‌తో వాహనం దగ్ధం

మంగపేట: మండలంలోని వాడగూడెం –పాలాయి గూడెం గ్రామాల మధ్య టాటా మ్యాజిక్ ప్యాసింజర్ ఆటో వైరింగ్ షాట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైన ఘటన రెండు రోజుల క్రితం జరిగింది. మండలంలోని రామచంద్రునిపేటకు చెందిన ఆటో యజమాని(డ్రైవర్) అట్ల లక్ష్మణ్ తెలిపిన వివరాల మేరకు.. ప్రతి రోజు రాజుపేట నుంచి ప్రయాణికులను ఎక్కించుకుని హనుమకొండకు వెళ్లి వస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. ఈక్రమంలో మంగళవారం హనుమకొండకు వెళ్లి తిరిగి వస్తుండగా రాత్రి 10 గంటల సమయంలో పాలాయిగూడెం దాడిన తర్వాత అకస్మాత్తుగా మంటలు వచ్చాయి. వెంటనే వాహనాన్ని ఆపి కిందకు దిగాడు. కొద్ది సేపటికే మంటలు ఆటోమొత్తానికి వ్యాపించి వాహనం పూర్తిగా కాలిపోయింది. రూ.10 లక్షల వరకు నష్టం వాటిల్లిందని, జీవన ఉపాధిని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశాడు. గురువారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు.



పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలి



రికార్డులను పరిశీలిస్తున్న వీరభద్రయ్య

- డీఎల్‌పీఓ వీరభద్రయ్య

కాటారం: గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలని డీఎల్‌పీఓ వీరభద్రయ్య సూచించారు. కాటారం మండలంలోని గంగారం గ్రామ పంచాయతీ గురువారం ఆయన సందర్శించారు. గ్రామపంచాయతీకి సంబంధించిన రికార్డులు తనిఖీ చేసి నిధులు, ఖర్చు, అభివృద్ధి పనులపై ఆరా తీశారు. పల్లెప్రగతి పనులను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. కాలనీల్లో చెత్తాచెదారం నిల్వకుండా ఎప్పటికప్పుడు తొలిగించాలని, ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని ఆదేశించారు. రికార్డుల నిర్వాహణ సరిగా ఉండాలని తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్ ఉన్నారు.

పశుగణనను తనిఖీ చేసిన జిల్లా పశువైద్యాధికారి

కాళేశ్వరం: మహాదేవపూర్ మండల కేంద్రంతో పాటు అన్నారం, సూరారం గ్రామాల్లో చేపడుతున్న పశు గణన కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి అసోడ కుమారస్వామి ఆకస్మిక గురువారం తనిఖీ చేశారు. పశుగణనకు సంబంధించిన పోస్టర్లను స్థానిక పశువైద్యశాలలో ఆవిష్కరించారు. మండలంలో జరుగుతున్న పశు గణన సర్వేతో పశుసంపద డేటాను క్షేత్ర స్థాయిలో సేకరించాలని సూచించారు. అలాగే పశువుల యజమానులు కూడా పశువుల గణనకు వచ్చే అధికారులకు పూర్తి సమాచారం అందించి సహకరించాలని ఆయన కోరారు. ఈ గణనతో పశువుల లెక్క పక్కాగా తేలనుందని అన్నారు. దీనిని ఆధారంగా చేసుకుని సంబంధిత వ్యాక్సిన్లు, ప్రభుత్వ సబ్సిడీ దానా తదితర వాటిపై ప్రభుత్వాలు సులభంగా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ అవకాశాన్ని పాడి రైతులు ఉపయోగించుకోవాలని రైతులతో మాట్లాడారు.ఆయన వెంట మండల పశువైద్యాధికారి రాజబాబు గౌడ్, సిబ్బంది హరినాయక్, కల్యాణ్, నాగభూషణం, లక్ష్మణ్ పాల్గొన్నారు.



పశుగణనను తనిఖీ పరిశీలిస్తున్న కుమారస్వామి

మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

మల్హర్: మండల కేంద్రంలోని తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై కళాశాల ప్రిన్సిపాల్ విజయదేవి ఆధ్వర్యంలో కొయ్యూరు పోలీసులు విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కొయ్యూరు ఏఎస్సై హరికేశవరావు మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని, చెడు అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు అనంతరం విద్యార్థుల చేత మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఏఎస్సై

నల్లబ్యాడ్జీలతో నిరసన

కాటారం: సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ కనీస వేతన పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని కేజీబీవీ ఉద్యోగులు గురువారం నల్లబ్యాడ్జీలతో పాఠశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. కనీస వేతనం, రెగ్యులరైజేషన్ లేకుండా ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేకాధికారి చల్ల సునీత, అరుణ, సరిత, శిరీష, సుజాత, మణిమాల, రాజమణి, స్వప్న, రాజేశ్వరీ, నళిని, శ్రీలత, లక్ష్మి, విజయ, మౌనిక, అనూష, దుర్గమ్మ, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్లు అర్హులకు కేటాయించాలి

- ధర్మసమాజ్ పార్టీ నాయకులు

భూపాలపల్లి రూరల్: నిరుపేదలైన లబ్ధిదారులను గుర్తించి డబుల్ బెడ్‌రూం ఇళ్లను వెంటనే కేటాయించాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్ డిమాండ్ చేశారు. గురువారం వేశాలపల్లి డబుల్ బెడ్‌రూంల వద్ద కొంతమంది లబ్ధిదారులు డబుల్ బెడ్‌రూంలు పంపిణీ చేయాలని కోరుతూ రెండో రోజు గురువారం బెడ్‌రూంల ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాకు ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్ మద్దతుగా పాల్గొని మాట్లాడారు. గతేడాది అసెంబ్లీ ఎలక్షన్లను దృష్టిలో ఉంచుకొని నాటి ప్రభుత్వంలోని నాయకులు, అధికారులు ఇల్లందు క్లబ్‌లో 392 డబుల్ బెడ్ రూంలకు ఇళ్లకు నంబర్లు కేటాయించి ఇచ్చినట్టే ఇచ్చి మళ్లీ తీసుకున్నారన్నారు. వాటిని ఇప్పటివరకు లబ్ధిదారులకు ఇవ్వకుండా ఖాళీగా ఉంచడంతో ఆ ఇళ్లు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారడంతోపాటు, శిథిలావస్థకు చేరుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్, అధికారులు, స్పందించిందించి లబ్ధిదారులైన పేదలకు డబుల్ బెడ్‌రూంలను కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ నాయకులు దశరథం, ప్రసాద్, రవి, డబుల్ బెడ్ రూంల లబ్ధిదారులు పాల్గొన్నారు.



ధర్నాలో చేస్తున్న ధర్మసమాజ్ పార్టీ నాయకులు

మహాసభను విజయవంతం చేయాలి

భూపాలపల్లి రూరల్: డిసెంబర్ 6వ తేదీన వరంగల్ నగరంలో నిర్వహించే సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జన మహాసభకు జిల్లాలోని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేశ్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిశ్కరించారు. ఈ సందర్భంగా మల్లేశ్ మాట్లాడుతూ ఈ సభకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దీపంకర్ భట్టాచార్య కేంద్ర కమిటీ సభ్యులు నైనాలశెట్టి మూర్తి రాశ్ట్ర కార్యదర్శి రమేశ్ హాజరవుతున్నారన్నారు. సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిశ్కరించాలని, కేంద్ర, రాశ్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ జనసభకు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. చంద్రగిరి శంకర్, శీలపాక నరేశ్, చంద్రగిరి ఉదయ్, కన్నూరి డానియల్, నీలాల రమేశ్, తదితరులు పాల్గొన్నారు.